నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023 | JAGTIAL | పేజీలు PAGES : 12



బీర్‌పూర్: కొల్వాయిలో మహిళలకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాన్ని అందజేస్తున్న జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

## నోరుతెరిస్తే అబద్ధాలు.. మోసపూరిత హామీలు

- ప్రతిపక్షాలను నమ్మద్దు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్
- కొల్వాయిలో ఎన్నికల ప్రచారం

.. 12లో

## నేను మీ సేవకుడిని

.. 12లో



కోరుట్ల రూరల్: చిన్నమెట్‌పల్లిలో బీఆర్‌ఎస్ శ్రేణులతో బైక్ ర్యాలీగా వస్తున్న కోరుట్ల అభ్యర్థి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కష్టాల్లో తోడుంటా.. ఆపదొస్తే ఆదుకుంటా
- ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధిచేస్తా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- చిన్నమెట్‌పల్లిలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం





ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



## గ్రామాల్లో చర్చ పెట్టండి

# ఆలోచించి ఓటు వేయండి

- రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి
- అభ్యర్థి గుణగణాలనే కాదు, ఆ పార్టీని చూడండి
- ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేసిందో గమనించండి
- అడుగకుండానే అన్నీ చేస్తున్నం
- బీసీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను బీసీలంతా దీవించండి
- దాసరి మనోహర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించండి
- అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తం
- మంథనికి ప్రత్యేక నిధుల కింద వెయ్యి కోట్లు కేటాయిస్తం
- పెద్దపల్లిలో అడిగినవన్నీ చేస్తం
- మంథని, పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభలో అధినేత కేసీఆర్ విజ్ఞప్తి

'ఓటు వజ్రాయుధం. మీ తలరాతను మారుస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే ఆషామాషీగా ఓటు వేయద్దు. విచక్షణతో ఆలోచించి, రాయి ఏదో.. రత్నం ఏదో తెలుసుకొని ఓటేయాలి. నేను మీకు చెప్పేది ఒక్కటే. ఎలక్షన్లు వస్తయి.. పోతయి. ఎవరో ఒకరు పోటీలో ఉంటరు. మంథనిలో బీఆర్‌ఎస్ నుంచి పుట్ట మధూకర్, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి ఉన్నరు. ఇతర పార్టీల నుంచి ఎల్లయ్యనో.. పుల్లయ్యనో ఉంటరు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రభుత్వం ఏర్పడుతది. అది ముఖ్యం కాదు. పోటీలో ఉన్న వ్యక్తి గుణగణాలు చూడాలి. తర్వాత వాళ్ల వెనుక ఉన్న ఆ పార్టీ చరిత్ర తెలుసుకోవాలి. ఇంతకుముందు ప్రజలకు మేలు జరిగే పనులు ఏమైనా చేసిందా..? రైతులు, వివిధ సబ్బండవర్గాల అభ్యున్నతికి పాటుపడిందా..? ఆలోచించాలి. మీ ఊళ్లో, బస్తీలో చర్చ జరగాలి. అప్పుడే ప్రజలు గెలవడం స్టార్ట్ అయితది' అని బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. మంథని, పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై మాట్లాడారు. ఆయాచోట్ల అశేషంగా హాజరైన జనవాహినిని ఉద్దేశించి, ప్రసంగించారు. ఓవైపు ఓటు హక్కు విలువను తెలియజేస్తూనే.. మరోవైపు ఆగమై ఓటు వస్తే జరిగే పరిణామాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు 24గంటల కరెంట్, రైతుబంధు, ధరణి వద్దంటున్నారని, అవి కావాలో.. వద్దో.. మీరే ఆలోచించాలని సూచించారు. నేను ఇక్కడ చెప్పే ముచ్చట్లపై మీరు గ్రామాల్లోకి వెళ్లి చర్చ పెట్టాలని సూచించారు. మంథనిలో పుట్ట మధును గెలిపిస్తే వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే అడిగినవన్నీ చేస్తానని హామీ ఇచ్చారు.

**- కరీంనగర్, నవంబర్7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)**

.. 11లో



పెగడపల్లి: ఐతుపల్లి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

.. 12లో

## బీఆర్‌ఎస్‌తో అభివృద్ధి కాంగ్రెస్‌తో అధోగతి

- రాష్ట్రాన్ని 50ఏండ్లు పాలించి చేసింది శూన్యం
- ఇప్పుడు మళ్లీ మోసం చేయాలని చూస్తున్నరు
- కర్ణాటక ప్రజలను ముంచినట్టు ముంచుతరా..?
- ప్రజలారా.. జాగ్రత్తగా ఉండండి
- ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెగడపల్లి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

'కాంగ్రెస్ రాష్ట్రాన్ని 50 ఏండ్లు పాలించి చేసింది శూన్యం. ఏ ఒక్క పనీ చేయలే. స్కాంలు చేయడం జేబులు నింపుకోవడం తప్ప ప్రజల మేలు ఎన్నడూ కోరలే. రాష్ట్రాన్ని అధ్వానం పట్టించ్చింది. ఇప్పుడు మళ్లీ ఒక్క చాన్స్ ఇవ్వాలని అడుగుతున్నరు. ఇప్పటికే పదకొండు సార్లు ఇచ్చాం కదా..? అప్పుడు ఏం పనులు చేయనోళ్లు.. ఇప్పుడు చేస్తరా..? మొన్న కర్ణాటక ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసి గెలిచి చేతులెత్తేసిన్రు. ప్రజలారా.. జాగ్రత్తగా ఉండండి,' అని ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు.

**- పెగడపల్లి, నవంబర్ 7**

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు



- కేసీఆర్ హయాంలోనే ఆదర్శవంతమైన పాలన
- నన్ను ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా
- వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పట్టణంలో ఇంటింటా ప్రచారం

.. 8లో